క్లుప్తంగా

సమస్యలు తెలుసుకునేందుకే గ్రామసభ



పామర్రు: ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకే గ్రామ సభ నిర్వహించినట్లు డివిజనల్ పంచాయతీ అధికారి సంపత్‌కుమారి పేర్కొన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం గ్రామ సభను నిర్వహించారు. తొలుత బీఆర్ అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రానున్న వేసవిలో అన్ని ప్రాంతాల ప్రజలకు సురక్షిత తాగునీరును సక్రమంగా అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా కొత్తగా నిర్మాణం చేసిన గృహాలకు త్వరితగతిన ఇంటి పన్నులు వేయాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కేతావత్తు కస్తూరి, ఉప సర్పంచ్ బాల వెంకటేశ్వర రెడ్డి, ఈఓపీఆర్డీ సురేష్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



గుడివాడ టౌన్: అగ్నిప్రమాదాలు జరిగాక నష్టపోవడం కన్నా అప్రమత్తంగా ఉండటం మంచిదని ఆర్డీఓ జి. బాలసుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం స్థానిక పోస్టాఫీస్ రోడ్‌లోని అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ జి. ఆంజనేయులు మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపకవారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అగ్నిప్రమాదాలు నివారించడంలో ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.

రేపు వేలం పాటలు

ముదినేపల్లి రూరల్: సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో వివిధ అంశాలకు సంబంధించి ఈ నెల 16వ తేదీన టెండర్ కం బహిరంగ వేలంపాటలు నిర్వహిస్తామని సహాయ కమిషనర్ ఆర్.గంగా శ్రీదేవి తెలిపారు. స్వామికి భక్తులు సమర్పించే తలనీలాలు పోగు చేసుకునేందుకు సంవత్సర కాలపరిమితికి లైసెన్సు హక్కు కల్పించేందుకు తదితర అంశాలకు వేలంపాటలు జరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు ధరావత్తు చెల్లించి పాల్గొనాలని కోరారు.

మహోన్నత వ్యక్తి అంబేడ్కర్



తోట్లవల్లూరు: బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి బాబాసాహెబ్ అంబేడ్కర్ అని పామర్రు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని యాకమూరు, తోట్లవల్లూరు శివారు అంబేడ్కర్ నగర్‌లో అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు కైలే అనిల్‌కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు గాదె సురేందర్‌రెడ్డి, గాదె కిషోర్ రెడ్డి, నడకుదురు రాజేంద్ర, చింతలపూడి గవాస్కర్‌రాజు, ఈడ్పుగంటి రూబెన్, పాత్తూరి రవి, తిరుమలశెట్టి వాసు, గాదె ఉమా పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం



నందివాడ: మండలంలోని తమిరిశ గ్రామంలో 2002–2003లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారు చదువుకున్న రోజుల్లో మధుర జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. అనంతరం అప్పటి గురువులను ఘనంగా సత్కరించారు.

యథేచ్ఛగా మట్టి తవ్వకాలు

- ‘ఎమ్మెల్యే మా బావ’ అంటూ మట్టిని అమ్మేస్తున్న టీడీపీ నేత
- ట్రక్కు రూ.1,000కు విక్రయం
- ప్రశ్నించిన వారిపై దౌర్జన్యం



పాత రామాపురంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్

గుడివాడరూరల్: ఓ టీడీపీ నాయకుడు ‘ఎమ్మెల్యే మా బావ’ అంటూ అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టి తవ్వకాలు చేస్తున్నా సంబంధిత అధికారులు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే నందివాడ మండలం పాత రామాపురం గ్రామంలో అధికార పార్టీ నాయకుడు చేపల చెరువుల మరమ్మతుల పేరిట ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపట్టారు. ట్రాక్టర్ ట్రక్కు మట్టిని రూ.1,000ల చొప్పున విక్రయిస్తూ సొమ్ము చేసేసుకుంటున్నారు. ప్రశ్నించిన వారిపై దౌర్జన్యానికి పాల్పడుతున్నట్లు ఆ పార్టీ నాయకులతో పాటు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

పట్టించుకోని అధికారులు

మట్టిని తవ్వేసి విక్రయిస్తున్నా సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. టీడీపీ నాయకుడికి కొంతమంది ద్వితీయశ్రేణి రెవెన్యూ అధికారులు సహకారం అందిస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా వెన్ననపూడి గ్రామంలో చెరువుల మరమ్మతుల పేరుతో ట్రక్కు మట్టిని రూ.1,000నుంచి రూ.1,200కు విక్రయిస్తున్నారు. మట్టి తవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేకపోవడం విశేషం.

రాత్రిళ్లు తరలింపు

రాత్రి సమయాల్లో ట్రాక్టర్లు మితిమీరిన వేగంతో పాటు టీపురికార్డులు సౌండ్‌లతో మట్టి తోలకాలు చేయడంతో ఆ గ్రామంలోని ప్రజలు నిద్ర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ రెవెన్యూ అధికారి అండదండలతో మట్టి తోలకాలు జరుగుతున్నాయని, మట్టి తోలకాల గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న నాథుడే లేడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమిరిశ గ్రామంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. రాత్రి, పగలు అనే తేడీ లేకుండా పంట,మురుగు కాల్వలు, బోదెల్లో అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కొన్నిరోజుల క్రితం ఈ గ్రామంలో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఒక వాహనాన్ని సీజ్ చేసి చేతులు దులుపుకున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మట్టి తోలకాలను అడ్డుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఎవరికీ అనుమతులు లేవు

మండలంలో ఎవరికీ మట్టి తోలకాలకు సంబంధించి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. అదేవిధంగా ఇరిగేషన్, డ్రెయినేజీ ఏఈలతో పాటు, ఆర్ఐ, వీఆర్వోలకు మట్టి తోలకాలకు సంబంధించి ఆదేశాలు కూడా ఇచ్చాం. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం.

– గురుమూర్తిరెడ్డి, తహసీల్దార్, నందివాడ

ఘనంగా అయ్యప్ప ఆలయ ప్రతిష్ఠోత్సవం



అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠోత్సవంలో గంగాధరరావు తదితరులు



భారతీ మహాస్వామికి స్వాగతం పలుకుతున్న సర్పంచ్ విజయలక్ష్మి, దాత గంగాధరరావు

గుడ్లవల్లేరు: మండలంలోని పెసరమిల్లిలో నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్ఠోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రతిష్ఠోత్సవాన్ని పురస్కరించుకుని విశేష హోమాలతో పాటు స్వామికి వివిధ అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలను వేద పండితులు చేపట్టారు. ఈ ప్రతిష్ఠోత్సవంలో దాతలు వల్రే గంగాధరరావు, బలరామకృష్ణ, మామిడికోళ్ల సర్పంచ్ వల్రే విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసి స్వామిని దర్శించుకున్నారు.

భారతీ మహాస్వామికి ఘన స్వాగతం

గుడ్లవల్లేరు మండలంలోని పెసరమిల్లిలో నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయం ప్రతిష్ఠోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ వాసుదేవానంద భారతీ మహాస్వామికి భక్తులు ఘన స్వాగతం పలికారు. ఆయన చేతుల మీదుగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

అయ్యప్ప స్వామి విగ్రహానికి విశేషాభిషేకాలు

గుడ్లవల్లేరు: అయ్యప్ప స్వామి పుట్టిన రోజును పురస్కరించుకుని స్థానిక సత్యనారాయణ స్వామి ఆలయంలో సోమవారం అయ్యప్పస్వామి నూతన పంచలోహ విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్వామికి విశేషాభిషేకాలు చేశారు. మురాల నరేష్, బాకీ నారాయణస్వామి, చుక్కల ఉపేంద్ర, ఈడె మోహన్, కాగిత ఆదినారాయణ, కుంచపర్తి సాయి, కోగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్పస్వామి విగ్రహానికి పూజలు చేస్తున్న భక్తులు

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి



బిళ్లపాడులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించిన దళిత సంఘాల నాయకులు



పమిడిముక్కలలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ సుప్రజ తదితరులు



గుడ్లవల్లేరులో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



తోట్లవల్లూరులో నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు

పామర్రు: భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతిని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక నాలుగురోడ్ల కూడలిలో, అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో..

స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు తాడిశెట్టి నరేష్, వీ గణేష్, కె.ప్రవీణ్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: స్థానిక మార్కెట్ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్ రాధిక పూలమాల వేసి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మోర్ల రామచంద్రరావు, వైస్ ఎంపీపీ మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు రాజేంద్ర, శేషిరెడ్డి, గవాస్కర్‌రాజు, రూబెన్, వాసు పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కాసాని వేద సుప్రజ, ఏఓ రామకృష్ణ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, ఎంపీటీసీలు గుర్విందపల్లి వంశీ, మల్లేశ్వరి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు. అగినపర్రు ఎస్సీ కాలనీలోని అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు అక్కినేని సతీష్, సర్పంచ్ మణిరాజు నివాళులర్పించారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: స్థానిక బస్టాండ్ ఎదురుగా ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ నాయకుడు నిమ్మగడ్డ భిక్షాలు, ఆదర్శ దళిత పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో దాకరపు నాగమల్లేశ్వరరావు, బేతపూడి వెంకటరమణ, ఆంజనేయులు, ప్రవీణ్, కోటేశ్వరరావు, రాంబాబు, బుజ్జి, విజయసాగర్, ఎస్వీ ప్రసాద్ పాల్గొన్నారు.



పామర్రులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కైలే అనిల్‌కుమార్



కోడూరులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కామినేని

మండవల్లిలో..

మండవల్లి: అణగారిన వర్గాల కోసం అంబేడ్కర్ నిరంతరం పోరాడారని చాగంటి సంజీవరావు(ఐఆర్ఎస్) అన్నారు. స్థానిక సెంటర్‌లో బీఆర్ అంబేడ్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో సంజీవరావు మాట్లాడారు. అంబేడ్కర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ఎల్ఎస్ భాస్కరరావు, మాల మహాసేన జాతీయ అధ్యక్షుడు రవికుమార్, ఎస్సీ ఎస్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రభాకరరావు తదతరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: డాక్టర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారని వైఎస్సార్ సీపీ క్రిస్టియన్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాన్‌బెన్నీ లింగం అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సోమవారం గుడ్లవల్లేరు బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు గుదే రవి, వెంకటేశ్వరరావు, మేకల అనిల్, కోటప్రోలు నాగు తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఆర్ అండ్ ఎల్ ఇంజనీర్స్ సంస్థ అధినేత దాసి సత్యనారాయణ ఆధ్వర్యంలో నీలకంఠేశ్వరపురంలో నూతన అంబేడ్కర్ విగ్రహావిష్కరణ చేపట్టారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

ముదినేపల్లి రూరల్: అంబేడ్కర్ ఆశయాలు నెరవేర్చేందుకు యువత కృషి చేయాలని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కోడూరు అడ్డరోడ్డు వద్ద అంబేడ్కర్ విగ్రహావిష్కరణ చేసి అనంతరం బండి కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించిన ఘనత అంబేడ్కర్‌కే దక్కుతుందన్నారు. అనంతరం కమ్యూనిటీ హాలును ప్రారంభించారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: స్థానిక బేతవోలు పెదపేటరోడ్‌లో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని జిల్లా ఏఎస్పీ వి.వి. నాయక్ సోమవార ంప్రారంభించారు. స్థానిక కోతిబొమ్మ సెంటర్ లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంపటి సైమన్, మట్టా జాన్ విక్టర్, గొర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి, రాజేంద్రనగర్ లోని అంబేడ్కర్ భవన్, ఏపీ ఎస్సీ ఎంప్లాయిస్ యూనియన్, బీజేపీ తదితర కార్యాలయాల్లో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు.

నందివాడలో..

నందివాడ: నందివాడలో అంబేడ్కర్ జయంతి వేడుకలను వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ పెయ్యల ఆదాం, నాగేశ్వరరావు, గోవాడ అశోక్, గుజ్జుల లాజర్, రత్న కుమార్, అనిల్, తంబి, అమిత్ అంబేడ్కర్ యువత పాల్గొన్నారు.



మండవల్లిలో మాట్లాడుతున్న సంజీవరావు



నందివాడలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



పామర్రులో బహుమతులను అందజేస్తున్న కళాపీఠం అధ్యక్షుడు మురళీకృష్ణ, సుబ్రమణ్యం



గుడివాడలో అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రారంభిస్తున్న ఏఎస్పీ వి.వి. నాయక్



గుడివాడలో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పలు గ్రామాల్లో..

గుడివాడరూరల్: మండలంలోని పలు గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. గుడివాడ తాలూకా పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ఎస్.చంటిబాబు అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. లింగవరం గ్రామంలో వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

బిళ్లపాడు గ్రామంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి వాళులర్పించారు. అనంతరం వృద్ధులకు చీరలు, స్వీట్స్ పంపిణీ చేశారు. కర్రే వెంకటగిరి, మెండు జోజిబాబులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో..

ఏలూరురోడ్డులోని టీడీపీ కార్యాలయంలో ఎస్సీ సెల్ నాయకులు కొడాలి రామరాజు, వాసే మురళీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కూటమి నాయకులు గోకవరపు సునీల్, నాగరాజు, రాంబాబు, నాని, కోటి, రఫీ పాల్గొన్నారు.

కైకలూరులో..

కైకలూరు: అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక తాలూకా సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. నియోజకవర్గంలోని వరహాపట్నం, రాచపట్నం, చింతలమోరు, వెంకటాపురం కాలనీ, ఇందిరా కాలనీ, కలిదిండి సెంటర్, కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి, చినపాలపర్రు గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ కొట్టాడలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ చేశారు. కైకలూరు ముస్లిం మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎండీ జానీ, కలిదిండి మండలంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ అడవి కృష్ణ, వీరమల్లు నరసింహారావు, పూల రాజీ, త్రినాథరాజు, సుధా, తేరా రమేష్ పాల్గొన్నారు.

ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు

పామర్రు: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక శ్యామలాపురంలో చిన్నారులకు ఘంటసాల కళాపీఠం అధ్యక్షుడు కాటూరి వెంకటమురళీకృష్ణ ఆధ్వర్యంలో ఆటల పోటీలను సోమవారం నిర్వహించారు. అనంతరం స్థానిక విశ్రాంత ఉద్యోగి వెన్నా నాగస్వామి సౌజన్యంతో ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకకులు మద్దుల సుబ్రమణ్యం, నందిపు వెంకట నాంచారయ్య, రవి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల కమిటీల సభ్యులు వీరే..

కైకలూరు: నియోజకవర్గంలో పలు మండల పార్టీ కమిటీ సభ్యుల జాబితాను వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు తాడేపల్లి కేంద్ర కార్యాలయం నుంచి సోమవారం విడుదల చేసింది. ఇప్పటికే మండలాల పార్టీ అధ్యక్షులను ఎంపిక చేశారు. కమిటీని ఇప్పుడు ప్రకటించారు.

కలిదిండి మండలం..

వైస్ ప్రెసిడెంట్‌గా వీవీఎస్ఆర్‌కే ప్రసాద్, బోడిగడ్డ కిషోర్, జనరల్ సెక్రటరీలుగా కరేటి భాస్కర్, పోసిన నల్లాని ఏడుకొండలు, సుంద్రు లక్ష్మీ, ట్రెజరర్‌గా చిట్టూరి వెంకట మోహనకృష్ణ ప్రసాద్, సెక్రటరీలుగా పరసా శ్రీనివాసరావు, రేవు నరసింహారావు, దుగ్గిరాల రాంబాబు, పంచకర్ల శ్రీనివాసరావు, సరిపల్లి వెంకట రామరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా తిరుమలశెట్టి రాంబాబు, ముంద్రు ఎమిలియా, ద్రోణాద్రి ఫ్రాన్సిస్, నున్న రాంబాబు, బొమ్మిడి పద్మావతి, సిరివేళ్ల వెంకట దుర్గారావు, కలిదిండి ఆంజనేయులు, గూడవల్లి శ్రీనివాసరావు, గొల్లా సుప్రియా, సయ్యద్ జరీనాభేగం, పెరుమాళ్ళ సత్యనారాయణ, వట్టిప్రోలు చల్లయ్య, వేటుకూరి చంద్రరావు, వాటల నాగరాజు, సిరిపురపు సత్యనారాయణ, దొంతుబోయిన ధినేష్, బిరుదగడ్డ నానీ, తలకుటూరి ఆదాం, తేరా మధు కృష్ణ, పేటేటి ప్రసాద్, పులి చిన్నా, నరహరశెట్టి వీర వెంకటేశ్వరరావు, దాసరి భుజంగరావు నియమితులయ్యారు.

మండవల్లి మండలం..

వైస్ ప్రెసిడెంట్లుగా చిన్ని కృష్ణ యాదవ్, కూన శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీలుగా బుంగా రాణి, వల్లూరి ఆదినారాయణ, ఆకునూరి జాన్సన్, ట్రెజరర్‌గా కోళ్ల కృష్ణ, సెక్రటరీలుగా చంద్రాల సూర్యనారాయణ, పెడసనగంటి కనకాచారి, ఘంటసాల శివదుర్గా ప్రసాద్, ముసునూరి శ్రీనివాస్, చిట్టూరి నరేష్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కాటి నాగరాజు, చందు సురేష్, పెరుమాళ్ళ లక్ష్మీకాంతం, గురువేళ్ళ సత్యనారాయణ, వంగా జేజమ్మ, నేతల పరిశుద్ధం, గుండే సంసోను, గాది రాజారావు, సలాది శివ నాగేశ్వరరావు, పాలగళ్ళ శ్రీనివాసరావు, ముంగర ఏడుకొండలు, మోగంటి తులశిరత్నం, లంబాడి కోటేశ్వరరావు, కాటం ఎలిజేడర్, చేబ్రోలు ప్రవీణ్‌కుమార్, దాసి శ్రీనివాసరావు, జోల వంశీ, ఇంటి నాగరాజు, గొంతుపులుగు మోషే, పిండి కొండారెడ్డి, అబ్దుల్ మున్నా, గోబోతుల నాగరాజు, దారా రమేష్, నంగెడ్డ గోవింద్, చేబ్రోలు శామ్యూల్, పరసా వెంకటేశ్వరరావు, దత్తాడ నరసింహారావు, కూర్మా నాగేశ్వరరావు, వల్లూరి ఐజెక్ కుమార్ ఎంపికయ్యారు.

ముదినేపల్లి మండలం..

వైస్ ప్రెసిడెంట్లుగా జంపన కోటయ్య, బొందెల ప్రభాకర్, జనరల్ సెక్రటరీలుగా మేడూరి వెంకటేశ్వరరావు, రెడ్డి సతీషబాబు, ముత్యాల రాంబాబు, ట్రెజరర్‌గా కొడవల్లి రాంబాబు, సెక్రటరీలుగా గొర్రుముచ్చు శామ్యూల్, బోయిన నాగరాజు, శ్రవణం వాసు, వీరమల్లు కొండలరావు, మరీదు హనుమంతురావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పుట్ల కృష్ణ, నాగుళ్ల దివాకర్, దేశిన అమలేశ్వరరావు, ఘంగా శ్రీకాంత్, జక్కుల కార్తీక్, ఉచ్చుల బుజ్జి, గండిపూడి రవిశంకర్(చిన్ని), కారే గౌతమ్, జంత్యాడ లక్ష్మణ్, మంగినేని శ్రీను, సోమల సురేష్, మద్దా కోటేశ్వరరావు, నక్కల స్వాతి, ఉడతా వెంకటేశ్వరరావు, అనగాని వెంకటేశ్వరరావు, సైదాల శ్రీను, చొప్పల రామాంజనేయులు, పోతుబోయిన కనకదుర్గారావు, చింతగుంట నాగరాజు, శీలం నరసింహ, సిరివేళ్ళ వెంకటేశ్వరరావు, గుమ్మడి సువర్ణరాజు, నీలపల్లి పైడిరాజు, కోటా అనిల్‌కుమార్, దాసరి రామకృష్ణ, బడేటి వీరబాబు, దాసరి నానీబాబు, ఈడే పూర్ణచంద్రరావు, లేళ్ళ ఆంజనేయులు, ఉండి వెంకటలక్ష్మీ రాజేంద్రప్రసాద్, నేతల మరియరాజు, దూసనపూడి రామకృష్ణను ఎంపిక చేశారు.